భద్రకాళి మాతకు

లక్ష తెలుపు

రంగు చామంతి

పుష్పాలతో

పుష్పార్చన



2 లో


# సూర్య

దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 14 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 10


హోరా హోరిగా పార్లమెంట్ పోరు

అభ్యర్థుల పోటా పోటీ యత్నాలు

వరంగల్‌లో కౌంటర్ రాజకీయాలు

కడియం కావ్య, ఆరూరి రమేష్ మధ్య మాటల యుద్ధం



వరంగల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీకి దిగిన కావ్యకు వరంగల్‌తో ఏం సంబంధం అని ప్రశ్నించారు. ఆమె మెటినిల్లు గుంటూరు అని వరంగల్ బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. కడియం శ్రీహరి మాల, మాదిగల ద్రోహిగా ఆరూరి అభివర్ణించారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా , ఎంపిగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా టిడిపిలో , బీఆర్ఎస్‌లో పలు పదవులను అనుభవించినా ఎస్సీ సామాజిక వర్గం అభ్యున్నతికి ఏ మాత్రం కృషి చేయలేదన్నారు. శ్రీహరి కుటిల రాజకీయాలతో మాలలు, మాదిగలను ఆగం చేశాడన్నారు. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నారని, ఆయన టీమ్ లోకి తమను పంపించాల్సిదిగా ఓటర్ల ను అభ్యర్థించారు. నీతి నిజాయితికి కేరాఫ్ అనే కడియం శ్రీహరికి ఇన్ని అస్తులు ఎక్కడివని ప్రశ్నించారు.





తాను గుంటూరులో ఉండడం ఆరూరి రమేష్ ఎప్పుడైనా చూశారా అని కడియం కావ్య ప్రశ్నించారు. తాను పుట్టి పెరిగింది , ఉంటున్నది వరంగల్ లోనేనని, తన క్లాస్మేట్‌ను స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం పెండ్లి చేసుకున్నానని తెలి పారు. రమేష్ కులం, మతం అడ్డుపెట్టుకొని మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ రాజకీయ గురువైన తనకే ఆరూరి రమేష్ వెన్నుపోటు పొడిచారని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రమేష్ ఆరూరి పదేండ్ల పాటు అక్రమ దందాలు , వరంగల్ ఓఆర్ఆర్ అలైన్మెంట్ చుట్టూ భూకబ్జాలు చేశారన్నారు. అందుకే జనాలు ఓడగొట్టారన్నారు.

# నువ్వా... నేనా!

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ మాత్రమే వచ్చింది. నోటిఫికేషన్ త్వరలో రానుండగా పోలింగ్ సుమారు నెల రోజుల సమయం ఉంది. కానీ వరంగల్ లోక్ సభ పరిధిలో పోరు తారు స్థాయికి చేరింది. బిజేపి, కాంగ్రెస్ మధ్య నువ్వా ... నేనా అన్నట్లు హోరా హోరి రణం నడుస్తోంది. ఇరు పార్టీల అభ్యర్థులు ఆరూరి


**రమేష్, కడియం కావ్యల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు.... సవాళ్లు....**

ప్రతి సవాళ్లు కౌంటర్లు ప్రతి కౌంటర్లతో హోరా హోరిగా రణం నడుస్తుంది. గెలుపే లక్ష్యంగా ఇరు పార్టీల అభ్యర్థులు రూపొందించు కున్న వ్యూహాలను అనుగుణంగా దూకుడు పెంచడంతో పాలిటికల్ హీట్ అమాంతంగా పెరిగింది.

**ఆరోపణలు... ప్రత్యారోపణలు...**

నీతి నిజాయితీకి కేరాఫ్ అనే కడియం శ్రీహరికి ఇన్ని ఆస్తులు ఎక్కడవని వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన తాను ఎమ్మెల్యేగా పదేళ్లు వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. వరంగల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు మిగతా 2లో..

## కోటగుళ్ళను సందర్శించిన జర్మన్ దేశస్థుడు



2 లో

## నేటి నుండి గూడూరులో లక్ష్మక్క జాతర మహోత్సవం

మహిమగల దేవత

లక్ష్మక్క దేవత

కోరిన కోర్కెలు

తీర్చే తల్లిగా పేరు

వేలాది మంది భక్తులు

పాల్గొని మొక్కులు చెల్లిస్తారు

ప్రతి ఏటా నిర్వహించే

గిరిజన బంజారా జాతర



5 లో

## కొంపలు ముంచే వ్యక్తి కడియం

విలువల గురించి మాట్లాడే అర్హత కడియంకు లేదు

వరంగల్‌లో మాదిగలకు రాజకీయ అవకాశం రాకుండా అడ్డుకంటున్నది కడియమే

రాజ్యాంగం మార్చడం ఎవరి తరం కాదని మోడీ ప్రకటించారు



2 లో

# నువ్వా... నేనా !

మొదటి పేజీ తరువాయి..

అవకాశం వచ్చిందని ఓటర్లు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కడియం శ్రీహరి ఉప ముఖ్యమంత్రిగా, ఎంపిగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పని చేసినప్పుడు రాని అండర్ గ్రౌండ్ డ్రెయినేజి కడియం కావ్య ఎంపి అయితే ఎలా వస్తుందని ప్రశ్నించారు. కడియం వల్ల క్లాస్ వన్ కాంట్రాక్టర్‌ను కాలేదని 1994 నుండే కాంట్రాక్టర్‌గా స్వయం శక్తితో ఎదిగిన వాని అని ఆరూరి తెలిపారు. కార్య కర్తల కష్ట సుఖాల్లో పలు పంచుకున్న వాని అని పేర్కొన్నారు. మొన్నటి ఎన్ని కల్లో వెన్నుపోటు దారులతో మోసపోయా నని తెలిపారు. మూడోసారి మోడీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆరూరి రమేష్ అన్నారు. కడయం శ్రీహరి టిడిపిలో, బీఆర్ఎస్‌లో పలు పదవులను అనుభవంచినా ఎస్సీ సామాజిక వర్గం అభ్యున్నతికి ఏ మాత్రం కృషి చేయలేదన్నారు. తన సొంత లాభం కోసం ఆరాట పడ్డారన్నారు. ఇప్పుడు తన కూతరును రాజకీయాల్లోకి తీసుక రావడానికి అడ్డుదారులు తొక్కాడని విమర్శించారు.

### కడియం కావ్య ఏమ న్నారంటే...

నేను వరంగల్ లోనే పుట్టి పెరిగానని, బిజేపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని నేను వరంగల్ లోనే పుట్టి పెరిగానని వరంగల్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య అన్నారు. సమ్మక్క సారలమ్మ స్ఫూర్తి తోనే రాజకీయాల్లోకి వచ్చానని, భూ కబ్జాలు, అక్రమ ఆస్తులు కాపాడుకునేందుకు పార్టీ మారింది ఆరూరి రమేష్ అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మొన్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పారని మళ్ళ ఏ మొహంపెట్టుకొని ప్రజల దగ్గరకు వెళ్తావని ప్రశ్నించారు. వరంగల్ ప్రజల ఆశీర్వాదంతో వరంగల్ అభివృద్ధి కి కృషి చేస్తానని కడియం కావ్య తెలిపారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ ఒక దళితుడు అయి ఉండి ఈ విధంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది మతం మారినంత మాత్రాన కులం మారదు అని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని మాట్లాడటం దుర్మార్గమన్నారు. దీనిని తీవ్రంగాఖండిస్తున్నట్లు చెప్పారు. నా నిజాయితే నాకు పెట్టుబడి అని టిడిపి లో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఆరూరి రమేష్ సామాన్య కార్యకర్త అని పేర్కొన్నారు. ఆరూరి రమేష్‌ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా చేసింది నేనే అన్నారు. వెన్నుపోటు అనేది నా రాజకీయ చరిత్రలో లేదు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అవసరాలు , అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని స్పందించడం పొలిటికల్ హీట్‌ను పెంచేలా చేసింది. ఇప్పుడు ఈ స్థాయిలో ఉంటే పోలింగ్ సమయం దగ్గర పడే వరకు ఇంకెలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోననే అసక్తి నెలకొంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో బిజేపి , కాంగ్రెస్ హోరా హోరి బూత్, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తుండగా బిఆర్ ఎస్ ప్రచారానికి సిద్ధ మవుతుంది.

## కొంపలు ముంచే వ్యక్తి కడియం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : కొంపలు ముంచే వ్యక్తి కడియం శ్రీహరి అయితే నేను నిలబెట్టే వ్యక్తి అని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావే శంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి గెలిచి పదవికి రాజీనామా చే యకుండా కాంగ్రెస్‌లో చేరిన కడియంకు విలువల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కడియం శ్రీహరి విలువలు లేని రాజకీయాలు చేస్తున్నాడని తెలిపారు. విలువలు ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీ నామా చేసి నీ విలువ నిరూపించుకోవాలని సవాల్ చేశారు. దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాజగోపాల్ రెడ్డిని చూసి నేర్చుకో లేదా బిజేపి లో ఉన్న ఈటల రాజేందర్‌ను ఆదర్శంగా తీసుకొని రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి నీ విలువ నిరూపించుకోవాలన్నారు. నాకు వచ్చిన అవకాశాలు వదులుకొని మా మాదిగలకు కల్పించిన ఘనత నాకుంటే ఒకే ఎన్నికలలో రెండు పార్టీలో టికెట్ తెచ్చుకున్న నీచ రాజకీయం కడియంది అన్నారు. వరంగల్‌లో మాదిగల కు రాజకీయ అవకాశం రాకుండా అడ్డుకుంటున్నది కడియమేనన్నారు. మూడు మాల కుటుంబాల కోసమే కాంగ్రెస్ మాదిగలను అన్యాయం చేస్తుందని తెలిపారు. రాజ్యాంగం మార్చడం ఎవరి తరం కాదని మోడీ ప్రకటించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కడియం కు లేదని చెప్పారు. ఇందిరాగాంధీ హయాంలోనే ప్రజాస్వామ్యం ఖుని అయిందని ఎమర్జెన్సీ తెచ్చిందన్నారు. మోడీ పాలనలో ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌లకు, అవినీతికి పాల్పడిన వాళ్ల కు నిద్ర పట్టడం లేదని తెలిపారు. ప్రధాని మోడీ వల్ల 370 అర్టికల్ రద్దు చేయడం ద్వారా జమ్ము కాశ్మీర్‌లోనిఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ అందుబాటు లోకి వస్తుందని చెప్పారు. ఇందిరాగాంధీ చేయలేని పని మహిళా రిజర్వేషన్ బిల్లు అమోదించిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. సమావేశంలో గద్దల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామాలు, తండాలలో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు

**ఏరులై పారుతున్నా పట్టించుకోని ఎక్సైజ్ శాఖాధికారులు**

**బిసి యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు తండ రాజు గౌడ్**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో, తండాలలో విచ్చల విడిగా గుడుంబా తయారు చేస్తూ అమ్మకాలు చేపడుతున్నారని ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖాధికారులు పట్టించుకోవడం లేదని బిసి యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు తండ రాజు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాలలో విచ్చల విడిగా గుడుంబాను తయారు చేస్తూ అమ్మకాలను చేపడుతున్నారన్నారు.గుడుంబా సేవించడం వల్ల ఎంతో మంది గుడుంబాకు బానిసలుగా మారి కుటుంబ బాధ్యతలను మరిచిపోయి చివరికి మరణాన్ని మీదికి తెచ్చుకొని చనిపోతున్నారన్నారు. ఇలా ఎన్నో మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని చాలా మంది మహిళలు తమ భర్తలను కూడా కోల్పోయారని ఇంటి యజమానిని కోల్పోయిన మహిళలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లల భవిష్యత్తును కూడా చిన్న భిన్నం చేసే గుడుంబాను తయారుచేసి అమ్మకాలు చేపడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే గ్రామాలు, తండాలలో గుడుంబా తయారీ ని అరికట్టి అమ్మకాలు చేపట్టకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.



## భద్రకాళి మాతకు లక్ష తెలుపు రంగు చామంతి పుష్పాలతో పుష్పార్చన

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : వరంగల్ మహా నగరంలో పుణ్య క్షేత్రంగావిరా జిల్లుతున్న భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రుల వేడుకల సందర్భంగా శనివారం భద్రకాళి మాత కు లక్ష తెలుపు రంగు చామంతి పుష్పాలతో లక్ష పుష్పార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత నవరాత్రుల సందర్భంగా శనివారం ఉదయం అమ్మ వారికి సుప్రభాత సేవ , నిత్యాహ్ని కం కల్షోక్త ప్రకారముగా నవరాత్ర ఉత్సవాంగ జపహోమాం ్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి లక్ష తెలుపు రంగు చామంతి పుష్పాలతో లక్ష పుష్పార్చన జరిపి అమ్మ వారికి విశేష భోగములతో మ హా నివేదన సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

## కోటగుళ్ళను సందర్శించిన జర్మన్ దేశస్థుడు

గణపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం జర్మన్ దేశస్థుడు తుబి యాస్ సందర్శించారు. కేరళ కొచ్చి నుండి ద్విచక్ర వాహనంపై వివిధ పుణ్యక్షేత్రాలు సందర్శిస్తూ కోటగుళ్ళకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఫోటోలు వీడియోలను చిత్రీకరించుకున్నారు. మరోసారి తమ బృందంతో కోటగుళ్ల కు వస్తామని తుబి యాస్ తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడితే కఠిన చర్యలు

**సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించండి**

**జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**



జనగామ అర్బన్, ఏప్రిల్ 13 ,మేజర్ న్యూస్: జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని మండలాల రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్. చౌహాన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్ మిల్లర్లను కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల ప్రకారం ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్సీఐ కి ఇవ్వాల్సిన సీఎంఆర్ వానాకాలం బియ్యాన్ని అప్పగించాలన్నారు. ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని లారీ కాంట్రాక్టర్స్ ను ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ 35 శాతంగా ఉందని తెలిపారు. సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలి



## పెండింగ్ బిల్లులన్నీ 15 రోజుల్లో చెల్లింపులు పూర్తవుతాయి
## రూ.300 కూలి పడే విధంగా పనులు చేయాలి
## ఎంపీడీవో ఎల్ భాస్కర్

గణపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పనులు చేయాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు శనివారం గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువులో జరుగుతున్న పూటిక తీత పనులను ఇంచార్జ్ ఏపీవో రాజు టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ లతో కలిసి పరిశీలించారు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోస్టల్ అధికారులు డబ్బులు ఇవ్వడంలేదని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా 15 రోజుల్లో క్లియర్ అవుతాయని చెప్పారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు 100 రోజులు పని దినాలు కల్పిస్తామన్నారు ఏప్రిల్ మొదటి నుండి ప్రభుత్వం 300 రూపాయలకు కూలి రేటు పెంచిందన్నారు కొలతల ప్రకారం 300 రూపాయలు పడే విధంగా ఉపాధి కూలీలు పనులు చేయాలన్నారు ప్రతి ఒక్కరు నాలుగు గంటల పాటు పనులు చేయాలన్నారు. పని ప్రదేశంలో టెంటు మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు వసతులు కల్పించామన్నారు ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు పనులు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ ఫీల్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## పాఠశాలకు బెంచీలు బల్లాలను బహూకరించిన ఎన్ఆర్ఐ



కురవి ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బండి శంకరయ్య జ్ఞాపకార్థం వారి మనవరాలు డాక్టర్ శ్వేత (ఎన్ఆర్ఐ), బండి సౌరవ్ లు లక్ష 20వేల రూపాయల బల్లాలు, బెంచీలు పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా బండి శంకరయ్య కుమారుడు డాక్టర్ బండి విజయగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరి గ్రామం మరియు పాఠశాల పేర్లు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ లో కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు శాలువాలు కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో బండి జయశ్రీ, బండి విజయ్ కుమార్ ,మాజీ సర్పంచ్ బి హేమలత ,పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి, టీచర్ గోవర్ధన్, వీరస్వామి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అభ్యాస్ హై స్కూల్లో ఘనంగా వార్షికోత్సవం



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలో ని శ్రీ అభ్యాస్ హై స్కూల్లో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఏసీపి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే నేర్పడం వల్ల పరిపూర్ణమైన విజ్ఞానాన్ని పొందలేరని,ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విజ్ఞాన పరిధి పెరుగుతుందని,తద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి పదును పెట్టినట్లయితే అద్భుతాలను సృష్టించే సృష్టికర్తలవుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని ఏసీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పాఠశాల సాధించిన విజయాలను తెలియజేస్తూ విద్యార్థికి చదువుతోపాటు కరాటే యోగా పురాతన యుద్ధ విద్యలలో ఒకటైన ఆత్మరక్షణ విద్య కర్ర సాము ఆర్చరీ కోలాటం సంగీతం మొదలైనవి నేర్పిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాలలో మ్యాథ్స్ సైన్స్ డే సందర్భంగా పిల్లల చేతులలో రూపుదిద్దుకున్న ఎగ్జిబిట్లను స్టాల్స్ లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరహరి స్వాతి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కుమార్,ఏవో కృష్ణారెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.






## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సీఐ

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 13 (మేజర్ న్యూస్): అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను బుధవారం ములుగు సీఐ రంజిత్ కుమార్ ఆవిష్కరించారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాలను శనివారం అగ్నిమాపక కేంద్రాధికారి ఎం.డి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ములుగు రంజిత్ కుమార్ అగ్నిమాపక కేంద్రాధికారి అబ్దుల్ రహీంలు విలేకరులతో మాట్లాడారు. 1944 ఏప్రిల్ 14 ముంబైలోని విక్టోరియా రాక్ యార్డ్ నౌకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది కర్తవ్య విధి నిర్వహణలో అమరులైన కారణంగా వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఈ అగ్నివాక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే బుధవారం ములుగు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ వారోత్సవాల్లో ఏప్రిల్ 14 నుండి 20 వరకు రోజు వారిగా స్కూళ్లు, కాలేజీలు, గ్యాస్ గోదాములు, రైస్ మిల్లులు, పత్తి మిల్లులు, సినిమా టాకీసులు, పెట్రోల్ పంపులు, సూపర్ మార్కెట్, బస్టాండ్ ప్రాంగణంలో, ఆసుపత్రులు మరియు జన సాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలకు వెళ్లి అగ్ని ప్రమాదం జరగకుండా, అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన నివారణ చర్యలు ఏ విధంగా ఉంటాయో అగ్నిమాపక సిబ్బంది వారి యొక్క విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా చేస్తూ వారోత్సవాలను కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నగేష్, మధు, సుధన్ డ్రైవర్ ఆపరేటర్, భార్గవ్ పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి




కాటారం, ఏప్రిల్ 13, మేజర్ సూర్య న్యూస్: మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా , మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి అన్ని వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా మండల అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ టి దేవేందర్ రెడ్డి, కోడి రవికుమార్, వీర్ల తిరుపతి రెడ్డి, రామగిరి శ్రీనివాస్, కొట్టె ప్రభాకర్, చీమల రాజు, మొగిలి రాజకుమార్, గద్దల రమేష్, లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోకుదెబ్బ ఆధ్వర్యంలో గౌడ సంఘ కమిటీకి సన్మానం

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని లక్నేపల్లి గ్రామంలో గీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం అధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ 3 వ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. లక్నేపల్లి సంఘం అధ్యక్షుడు మర్ధ సురేష్ గౌడ్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మర్ధ సదయ్య గౌడ్,కార్యదర్శి గోడిశాల సురేష్ గౌడ్,మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,డివిజన్ ఆధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్,లక్నేపల్లి సంఘం సహ కార్యదర్శి గోడిశాల క్రాంతి గౌడ్,కమిటీ సభ్యులు మడ్డి రమేష్ గౌడ్,కక్కెర్ల సమ్మయ్య గౌడ్,కత్తి విక్రమ్ గౌడ్,కత్తి వేణు గౌడ్,మర్ధ లక్ష్మినర్సు గౌడ్,మునిగల రాజేందర్ గౌడ్,మర్ధ సంతోష్ గౌడ్,గోడిశాల కృష్ణ గౌడ్,కోల రవీందర్ గౌడ్,గొట్టేపర్తి రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గోడిశాల రాంబాబు గౌడ్,మచ్చిక రాజ్ కుమార్ గౌడ్,గుండెబోయిన సాగర్ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.







## వెంకటాపురం మండలంలో వరిలో వరి కోతలు




వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 13 మెజర్ న్యూస్: సూర్య ములుగు జిల్లావెంకటాపురం మండలంలోయాసంగి వరి కోతలు మొదలయ్యాయి. అకాల వర్షాల భయంతో వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. యాసంగి వరి సాగు వందల ఎకరాల్లో చేపట్టారు. వర్షాభావంతో నీటి కొరత ఏర్పడి సాగు కష్టాల నడువా సాగింది. గత నెలలో అకాల వర్షాలతో భారీగా పంట నష్టం సంభవించింది. ముందుగా వరి వేసిన చోట ప్రస్తుతం కోతలు జరుగుతున్నాయి. మిగిలిన చోట్ల మరో నెల రోజులు పట్టనుంది.కోత యంత్రాలకు భారీగా డిమాండు గతేడాది ఇదే సమయంలో అకాల వర్షాలు అన్నదాతను నిండా ముంచాయి. గత నెలలోనూ ఒకట్రెండ్రోజులు కురిశాయి. దీంతో రైతులు వీలైనంత త్వరగా కోతలను పూర్తి చేసేందుకు యత్నిస్తుండటంతో కోత యంత్రాలకు గిరాకీ ఏర్పడింది. గంటకు టైర్ హార్వెస్టర్కు రూ.2200, చైన్ హార్వెస్టర్కు రూ.2600 చొప్పున చెల్లిస్తున్నారు. ఎకరానికి రూ.4 వేల నుంచి రూ.5 వేలు ఖర్చవుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు వడ్లను ఆరబెట్టి తరలిస్తున్నారు. మరోవైపు సన్నరకం ధాన్యానికి డిమాండు ఉండడంతో మిల్లర్లు, వ్యాపారులు పొలాలకే వచ్చి కొనుగోళ్లు చేపడుతున్నారు. పచ్చిధాన్యాన్నే తీసుకెళ్తుండటంతో రైతులకు కొంత శ్రమ తగ్గుతోంది.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం

# ప్రతి కార్యకర్త సహకరించాలి

పర్వతగిరి (ఏప్రిల్ 13 )సూర్యా న్యూస్: పార్టీ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగృహంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ మొదటి సమావేశం లో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మరియు కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్త తానే ఎంపీ అభ్యర్థిగా భావించుకొని రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో తనను గెలిపించాలని కోరారు. కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది అన్నారు. ఆ తదుపరి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని కార్యకర్తలు అందరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజలు మార్పు కావాలని జరిగిపోయిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ను గెలిపించారు కానీ ఈ వంద రోజులలో కాంగ్రెస్ పాలనపై విరక్తి వచ్చిందని ప్రజలకు జరిగిన లాభం ఏమీ





లేదని ఓటరు గ్రహించారని చెప్పారు. కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పి రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లు టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.తన ఇంటిలోనే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేటకు చెందిన జడ్పిటిసి మార్గం బిక్షపతిని పర్వతగిరి మండల ఇన్చార్జిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీపీ లూనావత్ పంతులు ఎంపీపీ రాజేశ్వరరావు. వర్ధన్నపేట ఎంపీపీ అప్పారావు జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ౖఅఇట చైర్మన్ మనోజ్ గౌడ్ ఎంపిటీసీ మాడుగుల రాజు మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు పార్టీ మండల కన్వీనర్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ యుగంధర్ రావు రైతు సమన్వయ కమిటీ సభ్యులు చిన్నపాక శ్రీనివాస్ ఏర్పుల శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ముఖ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి గూడూరులో లక్ష్మక్క జాతర మహోత్సవం



మహిమగల దేవత లక్ష్మక్క దేవత

కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పేరు

వేలాది మంది భక్తులు పాల్గొని మొక్కులు చెల్లిస్తారు

ప్రతి ఏటా నిర్వహించే గిరిజన బంజారా జాతర





గూడూరు ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పరాజు పల్లి గ్రామంలో గిరిజన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మక్క జాతర ఎంతో భక్తి శ్రద్ధలతో వేల మంది భక్తుల సమక్షంలో ఆ దేవతకు మొక్కులు చెల్లించి ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తారు. కొన్ని వందల సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ జాతరలో మండల పరిధిలో ఉన్న బంజారా గిరిజనులతో పాటు పలువురు పాల్గొని లక్ష్మక్క దేవతకు తమ మొక్కులను చెల్లిస్తారు. లక్ష్మక్క జాతర చరిత్ర గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మక్క దేవతకు ఆ జాతరకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉంది. క్రీస్తు శకం 10 వ శతాబ్దం లో బంజారా గిరిజనులు లవణం (ఉప్పు)ను విక్రయిస్తూ జీవనం గడిపేవారు వీరిని సంచార జాతులుగా చెప్పుకునేవారు.లవణం(ఉప్పు) ను విక్రయించడానికి వివిధ ప్రాంతాలతో పాటు వివిధ స్థావరాలకు సంచరిస్తూ ఈ లవణమును విక్రయించేవారు. ఇలా సంచరించే తరుణంలో వీరికి సంచార జాతులుగా పేరు వచ్చింది. ఈ క్రమంలో మానుకోట జిల్లా పరిధిలో దట్టమైన పొదలు భారీ వృక్షాలతో అటవీ ప్రాంతం ఉండేది. లవణం (ఉప్పు) ను విక్రయించుటకు గాను బంజారా దంపతులు తమ కూతురును వెంటబెట్టుకొని లవణమును విక్రయించి తిరిగి వస్తున్న క్రమంలో చీకటి పడడంతో అప్పరాజు పల్లి అటవీ ప్రాంతంలో ఓ భారీ చింత చెట్టు కింద సేహతీరి నిద్రపోతారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో గల ఒక పెద్ద పులి ఆ దంపతుల కూతురు ను తమ మధ్య నుండి ఎత్తుకెళుతుంది ఇది గమనించిన దంపతులు ఆ పులితో వీరోచిత పోరాటం చేసి తమ బిడ్డ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తారు. అప్పటికే ఆ పులి తమ కుమార్తె ప్రాణాలను తీస్తుంది. ప్రాణాలను కోల్పోయిన కుమార్తెను చూసి ఆ దంపతులు బోరున విలిపిస్తారు. చేసేది లేక తెల్లవారే దాకా ఆ కుమార్తెను తమ ఒడిలో పెట్టుకొని రోధిస్తూ ఉంటారు. చనిపోయిన తమ కుమార్తెను తెల్లవారుజామున అనగా బ్రహ్మ ముహూర్తమున అక్కడ ఉన్న అటవీ ప్రాంతంలో ఒక సెలయేరు పక్కన ఖననం చేశారు. తమ బిడ్డను ఖననం చేసి అక్కడి నుండి ఆ పుణ్య దంపతులు వెళ్లిపోతారు. కొన్ని సంవత్సరాల తరువాత ఆ ప్రాంతంలో బంజారా గిరిజనులు తమ గోవులను మేత కోసమని అక్కడి ప్రాంతానికి తిసుకోవస్తారు. ఈ క్రమంలో అక్కడ మేతమేస్తున్న గోవులను ఒక బాలిక ప్రత్యక్షమై వాటిని మేపుతూ గోవులను మేపే వారితో స్నేహం చేస్తూ ఆటలు అడుకునేది. సాయంత్రం కాగానే ఆ బాలిక అదృశ్యమయ్యేది. ఇలా కొన్ని రోజులు గడిచి పోతాయి ఈ విషయమును గోవులు మేపేవారు తండా ప్రజలకు తెలపడంతో ఆ తండా ప్రజలు అక్కడికి వచ్చి ఆ బాలిక ఆటలను చూడడానికి ప్రయత్నించేవారు. ఆ తండావాసుల బాలికను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. కొన్ని రోజుల తర్వాత తండాలో ఉన్న ఒక మంగళి (నావి) వారి కలలో వచ్చి నేను లక్ష్మక్కను ఇక్కడ నేను దివ్య శక్తులతో స్వయంభు వెలిసిన దేవతను అని ఒక మారేడు చెట్టు, ఒక బిల్వ చెట్టు గల ప్రాంతంలో ఆ చెట్లపై మూడు పుట్టతేనెలు గల ప్రదేశంలో నేను కొలువు ఉంటాను అని వాటి పక్కన ఉన్న ఓ కుంటలో ఒక రాయి రూపంలో కొలువై ఉన్నానని కలలో చెబుతుంది. ఈ విషయం ఆ మంగలి వాడు అక్కడున్న స్థానికులకు తెలపడంతో ఆ తండా ప్రజలు వెళ్లి చూడగా కలలో చెప్పిన ప్రదేశాలు అక్కడ దర్శనం ఇస్తాయి. ఇది నిజమేనని ఆ తండా ప్రజలు గుర్తించి ఆ రెండు వృక్షాల మధ్యన సెలేరులో ఉన్న ఒక విగ్రహం తెచ్చి బంజారా గిరిజన సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజలు చేసి ఈ లక్ష్మక్క విగ్రహ ప్రతిష్టాపన చేస్తారు. కొన్ని రోజుల పూజలు చేసిన తర్వాత ఒక చిన్న ఆలయమును నిర్మించి ఆ ఆలయంలో ప్రత్యేక పూజారిగా ఒక సాధువును ఏర్పాటు చేస్తారు. ఈ సాధువు సమక్షంలో లక్ష్మక్క దేవత అనేక పూజలను అందుకొని అక్కడున్న బంజారా గిరిజన భక్తులకు కోరిన కోరికలను తీరుస్తూ బంజారా గిరిజన ఇలవేల్పుగా నిలుస్తుంది.ఈ సాధువు పేరు పటువా సాదు ఈ సాధు సమక్షంలో పూజలు ఘనంగా నిర్వహించేవారు. కొన్ని సంవత్సరాల క్రితం జాతర వైభవంగా నడుస్తున్న క్రమంలో పటువ సాధువు ఓ మహిళతో అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకుంటాడు. ఇది గమనించిన లక్ష్మక్క దేవత తీవ్ర అగ్రహానికి గురై అక్కడి నుండి గుండెంగ గ్రామంలో వెదురు బొంగులతో కూడుకున్న పుట్ట మట్టిలో ప్రత్యక్షమై అక్కడ ఉన్న సాధువు కలలో వచ్చి పూజలు కొనసాగించమని చెబుతుంది. గుండెంగ గ్రామంలో కూడా ఆ పవిత్రమైన వాతావరణం ఏర్పడడంతో తండా ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తుంది. తండాలో ఉన్న ప్రజలందరికీ వాంతులు, విరోచనాల,తో పాటు విపరీతమైన జ్వరం వచ్చేది. అప్పటి నాటు వైద్యం ఎంత ఉపయోగించినా తగ్గకపోవడం తో అసలు లోపంను గుర్తించడానికి ఆ తండావాసులు ప్రయత్నాలు చేశారు. అప్ప రాజు పల్లి గ్రామ శివారు లో ఉన్న తండ కుల పెద్దమనిషి కలలో లక్ష్మక్క ప్రత్యక్షమై నాకు పూజలు నిర్వహిస్తున్న సాధువు ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని నా దేవాలయమును అపవిత్రం చేశాడు అని ఈ సంఘటనలకు అన్నిటికీ కారణం నేనేనని చెబుతుంది. ఇది తెలుసుకున్న తండా పెద్దమనిషి ఆ సాధువును దేవాలయం నుండి పంపించి మరల ఆ దేవాలయమును శుద్ధి చేసి పూజలు నిర్వహించడంతో ఆ తండాలో ఉన్న ప్రజలందరూ యోగక్షేమలతో ఆయురారోగ్యాలతో ఉంటారు. తప్పు చేసిన పటువ అనే సాధువును తండా నుండి బహిష్కరించి ప్రతి సంవత్సరం ఉగాది మొదటి వారం ఆదివారం రోజున లక్ష్మక్క పూజలు నిర్వహించి ఘనంగా జాతరను కొనసాగిస్తారు. దేవాలయమును అపవిత్రం చేసిన పటువ అనే సాధువు వాంతులు విరోచనాలు చేస్తూ మరణిస్తాడు. అప్పటినుండి ఈ జాతరను బంజారా గిరిజనులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

### లక్ష్మక్క దేవత మహిమలు

లక్ష్మక్క దేవతను పూజించిన బంజారా గిరిజనులకు సంతానం లేని వారికి సంతానం ప్రసాదించేది అని, బంజారాల సంపద గో సంపద దినదిన అభివృద్ధి చెందేది అని, తమ పంటలు సమృద్ధిగా పండి లాభదాయకంగా ఉంటాయి అని అక్కడి స్థానికులు తెలిపారు. లక్ష్మక్క దేవాలయంలో రోగుల భారీన పడినవారిచే ఇక్కడ పూజలు చేయిస్తే అనేక రోగాలు మటుమాయం అవుతుంది అని నమ్మకం.

### జాతర అభివృద్ధి కోసం సంహరించాలి

### ఆలయ పూజారులు బిచ్య నాయాక్,మంగ్య నాయక్

బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం అయిన లక్ష్మక్క జాతరకు సరైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నామని జాతర అభివృద్ధి కోసం స్థానిక నాయకులతోపాటు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ లు స్పందించి జాతర అభివృద్ధి కోసం సహకరించాలని లక్ష్మక్క జాతర ప్రధాన పూజారులు బిచ్య నాయక్, మంగ్య నాయక్,లు కోరారు

# టీమ్ వర్కుతో ప్రమాదాలు నివారించవచ్చు

### విద్యుత్ శాఖ ఎస్ ఈ వేణుమాధవ్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్(సూర్య): టీమ్ వర్కుతో విద్యుత్తు ప్రమాదాలను నివారించవచ్చని విద్యుత్తు శాఖ జనగామ జిల్లా ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని అనిక ఫంక్షన్ హాలులో స్టేషన్ ఘనపూర్ డివిజన్ విద్యుత్తు శాఖ డీఈ హుస్సేన్ నాయక్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయిలో విద్యుత్తు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడరు.ముందుగా విద్యుత్తు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జనగామ జిల్లాలో ఇప్పటివరకు జరిగినటువంటి విద్యుత్తు ప్రాణదాలు ఎలా జరిగాయి వాటిని నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుం దని సిబ్బందితో చర్చించారు.వేణుమాధవ్ విద్యుత్తు కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ ప్రాణం కంటే ఏది ఎక్కువ కాదని అన్నారు.ఫీల్ పై పని చేస్తున్న ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో పనిచేయాలని తెలిపారు.మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా తనపై సిబ్బందిని తోడుగా తీసుకెళ్లి వారి సలహాలను పాటించాలని పేర్కొన్నారు.విధినిర్వహణలో తరచుగా ఇచ్చే గైడెన్స్ కు అనుగుణంగా తప్పకుండా సేఫ్టీ నిర్ధారించుకున్న తరువాతానే



ఎలాంటి పనినైనా మొదలుపెట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజన్, పాలకుర్తి సబ్ డివిజన్ లోని వివిధ హోదాలో పనిచేస్తున్న విద్యుత్తు కార్మికుల సలహాలు సూచనలు




తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఏ వో జయరాజ్,డీఈ టెక్నీకల్ ప్రభావతి,డీఈ ఎమ్మార్టీ విజయ్ కుమార్,ఏడీఈ లు సత్యనారాయణ, తిలక్,ఏఈ పులి చంద్రమోహన్,ఏడీఈ ప్రొటక్షన్ శ్రీరామ్,ఏ ఈ లు రమేష్, శివకుమార్,సాహితి రణధీర్,రాములు వరుణ్,రాంబాబు,వినీత్, సాధన,నిఖిల్ రెడ్డి,రామకృష్ణ,రాకేష్,327 యూనియన్ నాయకులు నీలం ఐలేష్,నరేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,విద్యుత్తు కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి పెరుగుతున్న వలసలు





పర్వతగిరి (ఏప్రిల్ 13 )సూర్య న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిజెపిలోకి వలసలు పర్వం కొనసాగుతోంది. శనివారం పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని భావించిన ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బి అర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు రాయబారపు వివేక్,వార్డు సభ్యులు రాయబారపు రమాదేవి, నల్ల రమేష్, నల్ల దేవేందర్, ఆగబోయిన దేవేందర్ గౌడ్, ముద్రబోయిన దురయ్య, నాగరాజు,సరస్వతి, రమ,రజిత, స్వరూప, యశోదా తో పాటు 100 మంది కార్యకర్తలు మరియు తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్,మాజి మార్కెట్ డైరెక్టర్ యాకొౌతం గౌడ్,నాయకులు కొయ్యాడ రాజు,రంగు కుమార్, చిమల బిక్షపతి, శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ విజయ్,యువ నాయకులు బోట్లమధు, దెబ్బేట యాలాద్రి మాజీ ఎంపీటీసీ చింత నెక్కొండ, బూత్ కన్వీనర్లు రఘు వరణ్, అశోక్, శక్తి కేంద్ర ఇన్చార్జి మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్13,మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రామిశ్రా, భద్రాచలం ఎ ఎస్పీ, ట్రైనీ ఎస్పీ లతో కలిసి సమావేశం నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి పోలింగ్ కేంద్రాలలో, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన కరెంటు, ర్యాంపులు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎన్నికలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎ.ఆర్.ఓ లు, మాస్టర్ ట్రైనర్స్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కడియం కావ్య గెలుపుకు కృషి చేయాలి



పర్వతగిరి (ఏప్రిల్ 13 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పార్లమెంటు వరంగల్ టికెటు అది స్థానం ఎవరికి టికెట్ ఇచ్చినా మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము గెలువలేక పార్టీని బదునామ చేయడానికి లేనిపోని కుల రాజకీయాలు చేయుచు వాళ్ల ఉనికి కాపాడుకోవడానికి చెప్పుకుంటున్నారు. తప్ప వాళ్ళు చెప్పే అటువంటి దళితుల ఓట్లు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకే పడతాయి దళితులందరూ కూడా మంద కృష్ణ చెప్పినటువంటి మాటకి ఎవరు కట్టుబడి ఉండరు ఎందుకంటే గతంలో వర్ధన్నపేట నుండి కృష్ణ మాదిగ పోటి చేసినప్పుడు దళితుల ఓట్లు ఆయనకు ఎన్ని పడ్డాయి ముందు గుర్తుపెట్టుకోవాలని మేము తెలియజేస్తున్నాము. అంతేకాకుండా ఇక్కడ వరంగల్ పార్లమెంట్ టికెట్ కడియం కావ్యకు ఇచ్చినందున మేము పర్వతగిరి మండల దళిత కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా మా దళిత గ్రామాలలో దళిత వాడలలో తిరుగుతూ మేము కష్టపడి కావ్య కే ఓటు వేయాలని చెబుతూ కష్టపడి పని చేస్తామని తెలియపరుస్తున్నాము అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపికి వలస పోయినటువంటి అరూరి రమేష్ కు ఇక్కడున్నటువంటి దళితుల పవర్ ఏంటి దళితుల బ్యాంక్ ఏందో రమేష్ కి పూర్తిగా తెలుసు బిజెపికి ఏనాడు కూడా దళితులు ఓట్లు వేయరని విషయము మరి ఆరూరి రమేష్ మర్చిపోకూడదని మరోసారి తెలియపరుస్తున్నాము ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీకి కడియం కావ్యాలు అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని వరంగల్ నుంచి పర్వతగిరి మండలం హామీ ఇస్తున్నాము ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దొబ్బెట నరసయ్య ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్ పదవ తేదీ మండల దళిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాని యాకూబ్ తాళ్ల రమేష్ జిల్లా కనకయ్య దండేపల్లి సైదులు బోట్ల కనకరాజు దామెర సదయ్య బోట్ల కుమారస్వామి కందికట్ల స్కైలాబ్ బాబు మంకల శ్రీను తదితరలు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

తాడ్వాయి ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ ఫిబ్రవరిలో జరిగిన మహా జాతరకు వచ్చిన భక్తులు మహా జాతర సమయంలో కొంతమంది భక్తులు సెల్ ఫోన్లు పోగొట్టుకోవడంతో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.జాతర అనంతరం స్థానిక యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకొని శనివారం మేడారం గ్రామానికి చెందిన మోడ్ గీత,ఎలుబాక గ్రామానికి చెందిన జజ్జరి రాకేష్,ఎద్దు రామ్మూర్తి లెంకల పెల్లి,ఆవుల వెంకటేష్ లకు అందించారు.బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాంబయ్య, నారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు




## మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

నూగూరు వెంకటాపురం , ఏప్రిల్ 13, సూర్య న్యూస్: కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మహబూబాబాద్ పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థ పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం వెంకటాపురం మండల కేంద్రం లో నీ మన్యం సునీల్ భవనంలో నిర్వహించిన వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మండల అధ్యక్షుడు చీడెం సాంబశివరావు -శివ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్ని కల సన్నాహాక సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ హయంలోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. వాజేడు మండలంలో గోదావరి నది పై వంతెన నిర్మాణం రోడ్ల నిర్మాణః పాలెం ప్రాజెక్టు నిర్మాణపనులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే చేశారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయ 0లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు మహిళలకు ఉ చిత బస్సు సౌకర్యం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ని పేర్కొన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ సారథ్యం లోని ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. తనను మహబూబాబాద్ ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.కొత్తగూడెం జిల్లా పిసిసి అధ్యక్షుడు మాజీ ఏమ్మెల్యే అటవి అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పార్లమెంట్ ఎన్నికల



ఇంచార్జి పోదేం వీరయ్య ఖమ్మం మాజీ ఏ మ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ మా ట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా నాయ కులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తెలంగాణలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థును గెలిపిస్తే సిఎం రేవంత్రెడ్డి బలం మరింత పెరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమం లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు నల్లపు దుర్గా ప్రసాద్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు మన్యం సునీల్ జ్యేష్ట సత్యనారాయణ, భద్రాచలం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సీ సెల్ చింతిర్యాల రవికుమార్, వెంకటాపురం జడ్పిటిసి పాయం రమణ వాజేడు మండల అధ్యక్షుడు జనార్ధన్ రావు సర్పంచులు ఎంపీటీసీలు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై విస్తృత ప్రచారం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్


హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత చర్యలపై విస్తృతంగా ప్రచారం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 8712699304, 8712699305 మొబైల్ నెంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అగ్ని మాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల అగ్నిమాపక కేంద్రాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సఖి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

తాడ్వాయి ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ పని చేస్తున్న ప్రజలకు కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సఖీ కేంద్రం వర్కర్ మౌనిక మాట్లాడుతు ఐదు రకాల సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.న్యాయ సహాయం,వైద్య సేవలు,పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి గురించి వివరించారు.మహిళల , బాలికల చట్టాలు గృహ హింస చట్టం, బాల్యవివాహాల చట్టం, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, తదితర చట్టాల గురించి సఖి కేంద్రంకు వచ్చిన బాధితుల వివరాలను మాకు సమాచారం అందించిన వారి వివరాలను కూడా గోప్యంగా ఉంచ బడతాయని అత్యవసర సమయాలలో మీరు సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్లు 181,100,1098,1930 , సఖి సెంటర్24 గంటలు పని పనిచేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నాగమణి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## సదర్ కమిటీ అధ్యక్షునిగా యాకూబ్ పాషా ఏకగ్రీవం

### నూతనంగా సదర్ కమిటీ ఎన్నిక



నెల్లికుదురు ఏప్రిల్13 మేజర్ న్యూస్(సూర్య) : సదర్ కమిటీనూతన అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు యా కూబ్ పాషా తెలిపారు.శనివారం మండల కేంద్రంలో మసీదు నూతన కమిటిలో భాగంగానయబ్ సదర్ గా అజ్జు,కార్యదర్శిగా అప్రోజ్ ,ట్రెజరీ రఫీ,సభ్యులుగాసాహెబ్ పాషా,సల్మాన్, జాఫర్,అహ్మద్, సమీర్, ఇమ్రాన్,ఇమ్రాన్ సోను ,నవాజ్, ఇమ్రాన్లను ఎన్నుకున్నారు. మత పెద్దలుగామండల కో ఆప్షన్ నెంబర్ ఎండి రెహమాన్, సుభానీ,అఫ్సర్ పాషా,జవహర్ పాషా, బాబర్ సాబ్,సిరాజ్,హనీఫ్ లను నియమించారని నూతన సదర్ ఎస్ కే యాకూబ్ పాష తెలిపారు.

# జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న రీసెర్చ్ మెడికో జంగం లోహిత్

### అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి..

### ప్రశంసలందుకున్న తట్టుపల్లి యువ కిశోరం

### మహబూబాబాద్ జిల్లాకే గర్వకారణం అంటూ పల అభినందనలు

కురవి, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని తాను రీసెర్చ్ చేసి రూపొందించిన ఆగ్రో హోమియోపతి గ్రంథానికి గాను న్యూఢిల్లీలోని యశోభూమి ద్వారకలో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన జంగం లోహిత్ అవార్డు అందుకున్నారు. సాక్షాత్తు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలోడైరెక్టర్ జనరల్ ఆఫ్(సీసీఆర్ హెచ్) సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి డాక్టర్ సుభాష్ కౌశిక్ చేతులమీదుగా లోహిత్ అవార్డు అందుకున్నారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన లోహిత్ తల్లితండ్రులు జంగం రవి-సామ్రాజ్యం ప్రస్తుతం మహబూబాబాద్ లో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నారు. లోహిత్ సంగారెడ్డి ఎంఎన్ఆర్ హోమియోపతి వైద్య కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. తన కుమారుడిని డాక్టర్ గా చూడాలనేది తమ కోరిక అని, లోహిత్ విద్యార్థిగానే జాతీయస్థాయిలో అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని లోహిత్ తల్లిదండ్రులు రవి-సామ్రాజ్యం తెలిపారు. మహబూబాబాద్




జిల్లాకు మంచి గుర్తింపును తెచ్చిన, గౌరవాన్ని పెంచిన జంగం లోహిత్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తోపాటు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమ కొండ జిల్లా హసన్పర్తి మండలం నాగారం లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కమలాపూర్ మండలం అంబాల, కమలాపూర్ మార్కెట్ యార్డ్‌లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్భంగా ఆయా కేంద్రాల నిర్వహకులు, స్థానిక రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏ రోజు నుండి ధాన్యం వస్తుంది ఎంత కొనుగోలు చేశారు... ధాన్యంలో తేమ శాతం ఎంత ఉంటుంది , ఎంత మంది రైతులు ధాన్యం ఆరబోశారని, ఏ ఏ రకం ధాన్యం వస్తుందని , ధాన్యం శుభ్ర పరిచే యంత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందా కొనుగోలు చేసే ధాన్యాన్ని ట్యాగింగ్ చేసి ఏఏ మిల్లులకు తరలిస్తున్నారని , ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు ఉన్నాయా , ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలో ఎంత ధాన్యం వస్తుందని అంచనా వివరాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకానికి సంబంధించిన ఏర్పాట్లు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు కొనసాగు





తుండగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు. పది రోజుల క్రితమే జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ఐకెపి , పిఏసిఎస్‌ల ద్వారా 150 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ కు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణా కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ , సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా మొత్తం సీజన్ కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోళ్ల ను ప్రారంభించాలని , తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారులు తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ధాన్యం కొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుభ్రపరిచే యంత్రం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో ధాన్యాన్ని శుభ్రం చేయించాలన్నారు. ధాన్యంలో తేమ , తాలు శాతం లేకుండా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం



వివరాలను నమోదు చేసి రైతులకు పేమెంట్ అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మీ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, అగ్రి కల్చర్ ఎడి దామోదర్ రెడ్డి, తహశీల్దార్లు చల్లా ప్రసాద్, మాధవి, డిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### పోలీస్ ఆదేశాలు ధిక్కరిస్తే పిడి యాక్ట్ నమోదు

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

టేకుమట్ల ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా రికార్డులను, కేసుల పురోగతిని పరిశీలించారు. స్థానిక ఎస్ ఐ గోగికారి ప్రసాద్ ను సిబ్బంది పనితీరును అడిగితెలుసుకున్నారు. నూతన పోలీస్ స్టేషన్ కు కావలసిన మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా అని



పరిశీలించారు అనంతరం గర్మిళ్లపల్లి గ్రామ శివారులోని మానేరు వాగును సందర్శించి అక్రమ ఇసుక రవాణా చేసే ప్రదేశాలను గుర్తించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పోలీస్ ఆదేశాలను దిక్కరించి



అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తులను చట్టం పరిధిలో శిక్షిస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తుల తీరు మారకుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో జిల్లా



ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని , సంఘ విగ్రహ చర్యలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, విద్రోహ చర్యలకు పాల్పడే వ్యక్తులపై నిఘా పెంచాలని, తరచూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ కు సూచించారు. ఆయన వెంట భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలి



## లాప్స్ అయ్యే ప్రమాదం ఉంది

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ చూపాలి :

## బిఆర్ఎస్ రూరల్ నాయకులు

నర్సంపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య ): గత ప్రభుత్వ హయాంలో బి టీ రోడ్లు మంజూరై పనులు ప్రారంభం కాకపోవడం పట్ల బిఆర్ఎస్ రూరల్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని ఇటుకాలపల్లి నుంచి ధబ్బిడిపేట వరకు, జంగాలపల్లి నుండి నేషనల్ హై వే 365 బిటి రోడ్డు వరకు, చింతగడ్డ రాజుపేట, బాంజిపేట నుండి ఇటుకాలపల్లి వరకు, నాగూర్లపల్లి నుండి నారాయణ తండా వరకు, బాంజీపేట నుండి బోజ్యా నాయక్ తండ వరకు, నాగుర్లపల్లి నుండి కమలాపురం వరకు, నాగుర్లపల్లి నుండి ఎన్టీఆర్ నగర్ వరకు,కమ్మ పెల్లి నుండి మహ్మదాపురం వరకు, దాసరిపల్లి నుండి బాంజీపేట వరకు,శివాని పబ్లిక్ స్కూల్ నుండి రామవరం వరకు పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులు ఆగిపోవడం వలన ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున ఈ ఎండా కాలంలోపే పనులు ప్రారంభం అయ్యేలా కాంట్రాక్టర్లు, అధికారుల పై ఒత్తిడి తీసుకు రావాలని నర్సంపేట రూరల్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ వివిధ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఎండా కాలం తర్వాత వర్షాకాలంలో పనులు చేయడం సాధ్యం కాదని తద్వారా నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉంటుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు, క్లస్టర్ బాధ్యులు కోమండ్ల గోపాల్ రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కుమార స్వామి, ఇటుకాల పల్లి మాజీ సర్పంచ్ మండల రవీందర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాసు, లకిడే రాజేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ జమండ్ల చంద్రమౌళి, కన్నెబోయిన రాజు ఉల్లి రావు, సాంబయ్య, ఉల్లి రావు నరసింగం, సొనబోయిన కుమార్, స్థానిక రైతులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అభయాంజనేయ స్వామి

## నాభి శితల బొడ్రాయి.. ప్రతిష్టాపన కార్యక్రమం

### ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే

### జాటోత్ రాంచందర్ నాయక్

కురవి ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ ( సూర్య): సీరోల్ మండలం సక్రాం నాయక్ తండా లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ,నాభి శితల బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. వేదపండితులు మంత్రోచ్ఛారణ చేస్తుండగా గ్రామ మహిళలు పూలు మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట సీరోల్ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణా కర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొప్పుల వెంకట్ రెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల మహేష్ గౌడ్,గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి అంబర్ కిషోర్ ఝా



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణం లోని నర్సంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ స్టేషన్ చేరుకున్న కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు, స్టేషన్ పనితీరును,విధులు నిర్వహిస్తున్న నర్సంపేట రూరల్ ఇన్స్ స్పెక్టర్ రాజగోపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు.

## వరికోల్ పల్లి గుప్త నిధుల కేసులో ఏడుగురు అరెస్ట్

### వెంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవిల కంచు విగ్రహాల స్వాధీనం



చిట్యాల, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: మండలంలోని వరికోల్ పల్లి గ్రామ శివారులో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన కేసులో శనివారం ఏడుగురుని అరెస్టు చేసి రెండు కంచు విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గంధమనేని శ్రావణ్ కుమార్ తెలిపారు. వరికోల్ పల్లి గ్రామ శివారులోని నందుల బోడులో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి సర్వ విష్ణు వర్ధన్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. పిర్యాదు మేరకు విచారణ చేపట్టగా వరికోల్ పల్లి గ్రామానికి చెందిన వంగల రమేష్, గోవిందుల రాజయ్య, ప్రకాశం జిల్లా ఎనమందల గ్రామానికి చెందిన వల్లపు జనార్ధన్, గోవిందుల సదయ్య, చెక్క రమేష్, గుండబోయిన సదయ్య, అందుకుతండ గ్రామానికి చెందిన దామరశెట్టి వీరయ్య గుప్త నిధి కోసం తవ్వకాలు జరిపారని ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి వెంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి ల విగ్రహాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి

### చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గణపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యువేషన్ డే లో భాగంగా 2023 –24 విద్యాసంవత్సరానికి ప్రీ ప్రైమరీ, యూకేజీ క్లాస్ విద్యార్థులు ,ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వ తరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ క్లాస్ లో ప్రవేశిస్తున్న తరుణంలో వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని ,క్రమశిక్షణ, పట్టుదల, వినయం, విధేయతతో చదువునభ్యసించాలని అన్నారు. ఎంజీఎం హైస్కూల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని అన్నారు.పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శతతా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా హై స్కూల్ విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ సంస్థ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, అనిల్ ,రజని ,కావ్య ,ఝాన్సీ, కాళేశ్వరి ,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ఆర్టీసీ ద్వారా భద్రాచలం

## శ్రీరాములోరి తలంబ్రాలు

### కళ్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్ ను

### ఆవిష్కరించిన డిపో మేనేజర్ ఎమ్. శివ ప్రసాద్

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ రామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే సీతారాముల కళ్యాణోత్సవ తలంబ్రాలనుభక్తులకు తమ ఇంటి వద్దకే అందజేస్తున్నామని టీఎస్ఆర్టీసీ మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎమ్. శివప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారికూడా తెలంగాణ దేవదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టిందని. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలను కోరుకునే భక్తులు టీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ‘151/- ను చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోమ్ డెలివరి చేస్తుందన్నారు. మహబూబాబాద్ డిపో లోని లాజిస్టిక్స్ సెంటర్ లో భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్ ను టీఎస్ఆర్టీసీమహబూబాబాద్ డిపో మేనేజర్ ఎమ్. శివ ప్రసాద్ ఆవిష్కరించారు ఎవరైనా బుకింగ్ చేయాలని అనుకునేవారు మా డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సింగారపు వేలాద్రిని 9154298768 నెంబర్ లో సంప్రదించవచ్చు అన్నారు. చివరి తేదీ శ్రీరామ నవమి అయిన 17 ఏప్రిల్ 2024 వరకు, మాత్రమే ఉందని కేవలం 151/-రూ మాత్రమే చెల్లించి మీ ఇంటి వద్దనే తలంబ్రాలును భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# ఉప్పరపల్లి చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయరూ...!

### ఆర్అండ్‌బి అధికారులు వెంటనే స్పందించాలి

### గ్రామస్తులు, వాహనదారులు ప్రయాణికుల వేడుకోలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న ప్రధాన చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. గ్రామంలో అటు లింగాపురం వెళ్లే రోడ్డు, ఇటు ఉప్పరపల్లి గ్రామంలోకి వెళ్లే రోడ్డు మరోవైపు మచ్చాపురంకు వెళ్లే రోడ్డు, మరోవైపు ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డు ఈ నాలుగు రహదారుల మధ్య ఉన్న చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు. ఇటీవల గ్రామంలోని ప్రధాన రహదారి పై సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారని వాహనాలు నాలుగు వైపులా నుండి అతివేగంగా వస్తున్నాయన్నారు. అంతేకాక చెన్నారావుపేట నుండి కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాల మీదుగా మచ్చాపురం నుండి వరంగల్ వైపు నిత్యం వాహనాలు వస్తూ వెళ్తూ ఉంటాయని ప్రజల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుందని చౌరస్తాలోని మూలమలుపులో ఎదురుగా వాహనాలు ఢీ: కొనే ప్రమాదం ఉందని వాహనదారులు,





ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాక ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చౌరస్తాలో ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగానే తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి**

**చింతకింది శివకృష్ణ, మాజీ సైనికుడు, ఉప్పరపల్లి**



ఉప్పరపల్లి గ్రామంలోని చౌరస్తాలో ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. స్పీడ్ బ్రేకర్లు లేకుంటే అనేక ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. అంతేకాక చౌరస్తాలోని మూలమలుపులో ఎదురెదురుగా వాహనాలు వేగంగా వచ్చి ఢీ: కొనే ప్రమాదం ఉంది. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే ఆర్ అండ్ బి అధికారులు ముందస్తుగానే తగిన చర్యలు చేపట్టాలి.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహారావు**



డోర్నకల్ ఏప్రిల్ 13: మేజర్ న్యూస్ (సూర్య): పోరాటాల ద్వారానే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి.నరసింహా రావు అన్నారు.శనివారం డోర్నకల్ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం సమీపంలోని టీఎస్ యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు తుమ్మ.వెంకటప్పయ్య యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి బండి నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం సుదీర్ఘ పోరాట చరిత్ర యూటీఎఫ్ కు ఉందన్నారు. ఐక్య ఉద్యమాలతో ఉమ్మడి రాష్ట్రం తో పాటు తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత 11 సంవత్సరాలుగా ఎన్నో పోరా టాలు చేసి పాలకుల వైఖరిని ప్రశ్నించిన ఏకైక సంఘం యుటిఎఫ్ సంఘం అన్నారు.యుటిఎఫ్ ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన హక్కుల తో పాటు విధులు నిర్వహించడంలో కూడా ముందే ఉంటారన్నారు రానున్న ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెటుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు నామ.వెంకటేశ్వర్లు,వివేక్ ,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,ఎండి అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ సీనియర్ నాయకులు కాసుమారెడ్డి ,ఎండి అమీన్, సోమనబోయిన.శ్రీను, సాత్విక్ నిజామియా, అమీనా, శకుంతల, శాంత కుమారి, సాహెబలి,,హచ్చ నాయక్,రాములు, సీతారాములు, లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

### దళితులకు దేవుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### నేతకానీ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు జనగం ప్రవీణ్ కుమార్

ఖానాపూర్ ఏప్రిల్ 13, సూర్య న్యూస్ : ఏప్రిల్ 14 దళితుల పండుగ ఎందుకనగా డా.బాబాసాహెబ్అంబేడ్కర్గా కూడా పిలవబడిన ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త.వీరు అంటరానితనం,కులనిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగశిల్పి. భీంరావ్ రాంజీ అంబేడ్కర కేంద్ర న్యాయ శాఖ మంత్రి మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవీ కాలం15 ఆగస్టు 1947–సెప్టెంబరు 1951ప్రధాన మంత్రి జవాహర్ లాల్ నెహ్రూ ముందు స్థానాన్ని ప్రారంభించారు. జననం1891 ఏప్రిల్ 14, సెంట్రల్ ప్రావిన్సు, బ్రిటిష్ ఇండియా,1956 డిసెంబరు 6(వయసు65) రాజకీయపార్టీ,షెడ్యూల్ కులాల సంఘం ఇతర రాజకీయ పార్టీలు రిపబ్లికన్ పార్టీ, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ,వృత్తిఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు,సంఘ సంస్కర్త పురస్కారాలు భారత రత్న(మరణాంతరం 1990లో )ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి.లండన్ విశ్వవిద్యాలయంనుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ,దళితులసామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారంభారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు.ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును అంబేడ్కర్ జయంతి గా జరుపూకుంటారు ఇతని అసలు పేరు భీమారావు రంజీ అంబావడేకర్.ఆరేళ్ళ వయసులోనే అశ్రద్ధ, అవగాహన లేకపోవడం, ఆర్థిక కష్టాల కారణంగా తల్లి చనిపోయింది. మొత్తం 13 మంది తోబుట్టువులలో తొమ్మిది మంది అకాల మృత్యువాత పడగా ఇద్దరు అక్కలు – మంజుల, తులసి, ఇద్దరు అన్నలు– బలరాం, ఆనందరావు మిగిలారు.బాల్యములో అంబేద్కర్ సమస్య మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ చిన్నతం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు.అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టేవారు.మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే



అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని ప్రత్యేక చూసిన వాడు డబ్బులు చెల్లించే స్థోమత వున్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన మంగలి మహర్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. దళిత మహాసభ 1927లో మహాడ్లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాడ్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకపోయినా, అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేకుండినది. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు: తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండడు.అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం నా జన్మ హక్కు,అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరకపోవడముతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశము నుండి గాంధీ బయటకు వచ్చేసెను. 1932 లో రామ్సే మెక్ డోనాల్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించడం జరిగింది దళితులకు కొరకు ఎన్నో మంచి కార్యక్రమంలు చేసిన మహనీయుని పుట్టినరోజు అనగా ఏప్రిల్ 14నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపబడును అని నేతకానీ నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు జనగం ప్రవీణ్ కుమార్ తెలిపారు.